మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

మాట్లాడుతున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రెబ్బెన, జూన్ 19: మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. రెబ్బెన మండలం రాళ్లపేటలో న్యాక్ ఆధ్వర్యంలో 26 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోష్, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జాదవ్ లలిత, జాదవ్ కమనబాయి, గ్రామపెద్దలు అజ్మీరా శంకర్‌నాయక్, జాదవ్ ప్రేందాస్, అజ్మీరా మురళీధర్, బొర్కుటే తిరుపతి, పాలే ఓమాజీ, లావుడ్యా వసంత్‌రావు, లావుడ్యా రవీందర్, రాథోడ్ బాబురావు, తదితరులున్నారు.

నెన్నెల విద్యుత్ ఏఈపై విజిలెన్స్ విచారణ

నెన్నెల, జూన్ 19 : నెన్నెల మండల విద్యుత్ ఏఈ మిట్టపల్లి మల్లయ్యపై ఆదిలాబాద్ ట్రాన్స్ కో విజిలెన్స్ అధికారులు బుధవారం విచారణ చేపట్టారు. మండలంలోని గొల్లపల్లికి చెందిన రైతులు.. ఏఈ మల్లయ్య లంచాలు తీసుకుంటున్నాడని వరంగల్ సీఎండీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. వ్యవసాయ కనెక్షన్లకు లైన్లు అమర్చాలని, అందుకు డీడీలను కూడా తీసి ఇచ్చామని రైతులు పేర్కొన్నారు. లైన్ వేసేందుకు వేలాది రూపాయాలు లంచంగా ఇచ్చినా కనెక్షన్ ఇవ్వలేదని, దీంతో తమ పంటలు ఎండిపోయాయని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు 11న మంచిర్యాల ఎస్ఈ మొదట విచారణ చేపట్టారు. రైతుల నుంచి స్టేట్‌మెంట్ తీసుకొని ఉన్నతాధికారులకు నివేదించగా, బుధవారం ఆదిలాబాద్ ట్రాన్స్ కో విజిలెన్స్ సీఐ ప్రభాకర్, సిబ్బంది గొల్లపల్లి గ్రామానికి వచ్చారు. రైతుల నుంచి స్టేట్‌మెంట్ తీసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు.

పోడు రైతుల సమస్య పరిష్కరించాలి

కాగజ్‌నగర్, జూన్ 19 : రాష్ట్రంలోని పోడు రైతుల సమస్య పరిష్కరించాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, సమస్య వివరించారు. అటవీ శాఖ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ పోడు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వివరించారు. అందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

'మరోసారి మోసపోం'

మంచిర్యాల (ఏసీసీ), జూన్ 19 : కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మరోసారి మోసపోయేందుకు తెలంగాణ బీసీ ప్రజలు సిద్ధంగా లేరని బీసీ ఐక్య వేదిక కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్ దుయ్యబట్టారు. బీసీ జనగణన చేసి, రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. పట్టణంలోని బీసీ భవన్‌లో బుధవారం ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. వేదిక సీనియర్ నాయకులు చల్లమల్ల అంజయ్య, రాజేశం, మోతే రామదాసు, చరణ్ కుమార్, రామస్వామి, రమేశ్ కుమార్ పాల్గొన్నారు.

అవగాహనతోనే సికిల్‌సెల్ నివారణ

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్
- ఆయా చోట్ల కార్యక్రమాలు, వైద్య పరీక్షలు

మందమర్రి రూరల్, జూన్ 19 : సికిల్ సెల్ వ్యాధిని నివారించాలంటే అవగాహనతోనే సాధ్యమవుతుందని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మందమర్రి పట్టణంలోని ఆదర్శ(మోడల్) పాఠశాలలో బుధవారం జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, అదనపు కలెక్టర్ బీ రాహుల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనితతో కలిసి సికిల్ సెల్ పక్షోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లాలో పూర్తిస్థాయిలో సికిల్‌సెల్ నిర్మూలించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జూలై 3వ తేదీ వరకు సికిల్ సెల్ నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మందమర్రి పట్టణంలో 430 మందికి పరీక్షలు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 149 ఉప కేంద్రాలు, 17 పీహెచ్‌సీలు, పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాల్లో ఆశ కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి గంగారాం, ప్రోగ్రాం అధికారి ఫయాజ్, ఎన్‌హెచ్‌ఎం డీపీవో ప్రశాంతి, సబ్ యూనిట్ అధికారులు నాందేవ్, సత్యనారాయణ, వైద్యాధికారి రమేశ్, పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, అల్లాడి శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల విరాళాలతో నిర్మించిన హ్యాండ్‌వాష్ రూం ప్రారంభిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

దండేపల్లిలో..

దండేపల్లి, జూన్ 19 : దండేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ అవగాహన కల్పించారు. వైద్యులు పరీక్షలు చేశారు. అలాగే తాళ్లపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించి, పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ముత్యాల శ్రీనివాస్, కంది హేమలత–సతీశ్‌కుమార్, ముత్తె రాజన్న, వైద్యాధికారులు సతీశ్‌కుమార్, క్రాంతికుమార్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు సుదర్శన్, శంకర్ గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కోటపల్లి కేజీబీవీ, ఆశ్రమంలో..

కోటపల్లి, జూన్ 19 : కోటపల్లి కేజీబీవీ, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలసి వైద్య సిబ్బంది సికిల్‌సెల్‌పై అవగాహన ర్యాలీలు తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షలు చేసి, లక్షణాలు, నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వో హరిత, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం లావణ్య, వార్డెన్ సుమలత, ఏఎన్ఎం తిరుపతమ్మ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జైనూర్ దవాఖానలో..

జైనూర్ జూన్ 19 : మండల కేంద్రంలోని సర్కార్ దవాఖానలో సికిల్ సెల్ దినోత్సవాన్ని వైద్యులు వైస్ ఎంపీపీ చెర్లె లక్ష్మణ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డీడీవో జితేందర్ మాట్లాడారు. వైస్ ఎంపీపీ చెర్లె లక్ష్మణ్, మాజీ జంగాం సర్పంచ్ కుమ్ర శ్యామ్‌రావ్, హెల్త్ అసిస్టెంట్ విజయ్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో..

ఆసిఫాబాద్ టౌన్, జూన్19 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బాలికల గురుకుల కళాశాలలో సికిల్ సెల్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా డిప్యూటీ వైద్యాధికారి ప్రోగ్రామ్ అధికారి సుధాకర్ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, జడ్పీటీసీ నాగేశ్వరరావు, జీసీడీవో శకుంతల, ఎంపీపీ మల్లికార్జున్ కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రిరూరల్ : మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

దండేపల్లి : పాఠశాలలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాస్

కోటపల్లిలో విద్యార్థులతో ర్యాలీ తీస్తున్న ఎస్‌వో, వైద్య సిబ్బంది

కార్డులు పంపిణీ చేస్తున్న ప్రోగ్రాం అధికారి సుధాకర్ నాయక్, జడ్పీటీసీ అరిగెల

50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి

దహెగాం, జూన్ 19 : హత్యకు గురైన చిన్నారి సహస్ర కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియ అందించాలని ఎమ్మెల్సీ దండే విఠల్ డిమాండ్ చేశారు. బుధవారం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ త్వరలోనే కలువనున్నట్లు వివరించారు. చిన్నారి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియాతో పాటు, జూనియర్ అసిస్టెంట్ స్థాయి శాశ్వత ప్రభుత్వం ఉద్యోగం, ఇల్లు, ఐదెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో పనిచేసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారి వివరాలను పోలీసులు సేకరించాలన్నారు. వారిని పనిలో పెట్టుకునేందుకు యజమానులు కూడా ముందుగానే పూర్తి స్థాయి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు లెండుగురె శ్యాంరావ్, షబ్బీర్, ఆవుల రాజ్‌కుమార్, తెలిగె రమేష్, బిట్టు శ్రీనివాస్, శంకర్‌గౌడ్, డుబ్బుల జనార్దన్, ఎల్కరి ప్రశాంత్, శాభీర్, గులాబ్, మహేందర్, సాయి, నాగుల లక్ష్మి, మోరె వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటి కుటుంబానికి పరామర్శ..

పెంచికల్ పేట్, జూన్ 19 : పెంచికల్ పేట్ మండలం అగర్‌గూడ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ఎలుముల వెంకటి తండ్రి బాపు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ దండే విఠల్.. మండల నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తన వంతుగా కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం పలు గ్రామాల్లో అనారోగ్యాలతో బాధపడుతున్న పలువురు కార్యకర్తలను కలిసి, ఆత్మీయంగా పలుకరించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామగోని శంకర్ గౌడ్, బిట్టు శ్రీనివాస్, రాచకొండ కృష్ణ యువకులు తదితరులు పాల్గొన్నారు.

దహెగాం : చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

సద్వినియోగం చేసుకోవాలి

తాండూర్, జూన్ 19 : మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో 18 ఏండ్లలోపు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ సూచించారు. భవిత కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఫిజియోథెరపీ వైద్య పరీక్షల శిబిరాన్ని ఎంఈవో పరిశీలించారు. ఐఈఆర్పీలు ఆర్ వెంకటేశ్వర్లు, సతీశ్, సీఆర్పీ తిరుపతి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి

తాండూర్, జూన్ 19 : గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, ప్రజలు సహకరించాలని తాండూర్ ఎస్ఐ సీహెచ్ కిరణ్‌కుమార్ కోరారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకుశం గ్రామంలో బుధవారం ప్రజలకు సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

హిందూసామ్రాజ్య వేడుకలు

తాండూర్, జూన్ 19 : మండలంలోని సేవా జ్యోతి అనాథ శరణాలయంలో హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సేవాజ్యోతి వ్యవస్థాపక అధ్యక్షుడు గజ్జెల్లి శ్రీదేవి మల్లేశ్ జ్యోతి ప్రజ్వలన చేసి, శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, శరణాలయం మానసిక మతిస్థిమితం లేని మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత

మంచిర్యాలటౌన్, జూన్ 19 : మంచిర్యాల పట్టణంలోని సాయికుంట రోడ్‌కు చెందిన మధునయ్య–మధనమ్మ దంపతుల కూతురు జీవన వివాహానికి ఐదోవార్డు కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణ తనవంతు సాయంగా రూ.5016తో పాటు వధూవరులకు బట్టలు అందజేశారు. ఆవునూరి బానయ్య, జూలంపల్లి ప్రశాంత్, ఆవునూరి శ్రీనాధ్, జూలంపల్లి మహేశ్, జాగటి బానయ్య, చిప్పకుర్తి బానయ్య, నక్క తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వేలం వాయిదా

సీసీసీ నస్పూర్, జూన్ 19 : నస్పూర్ మున్సిపల్ పరిధిలోని మేకల మార్కెట్, తైబజార్ వేలం బుధవారం కార్యాలయంలో నిర్వహించతలపెట్టగా, మెజారిటీ లేకపోవడంతో వాయిదా వేసినట్లు చైర్మన్ సుర్మిళ్ల వేణు, కమిషనర్ చిట్యాల సతీశ్ తెలిపారు. మరోసారి వేలం వేసేందుకు తేదీలను ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు.

ప్రజల సహకారంతోనే నేరాలు అదుపు

జైపూర్, జూన్ 19 : ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టవచ్చని ఎస్ఐ శ్రీధర్ అన్నారు. మండలంలోని ఇందారంలో బుధవారం వ్యాపారులు, చిరు వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ గ్రామంలోని కూడళ్ల వద్ద సీసీ కెమారాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమారాల ద్వారా దొంగతనాలు, నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రాంచందర్, సుబ్బారావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మమత సొసైటీకి ఎన్నికల నోటిఫికేషన్

మంచిర్యాలటౌన్, జూన్ 19: మంచిర్యాలలోని మమత వినియోగదారుల సహకార సొసైటీ పాలక మండలి ఎన్నిక కోసం నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు ఎన్నికల అధికారి జీ సందీప్‌కుమార్ తెలిపారు. పాలక మండలిలో మొత్తం 9 మంది సభ్యులుంటారని, అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 27న పరిశీలన, 28న ఉపసంహరణకు అవకాశం ఉంటుందని వివరించారు. జూలై 2న రహస్య పద్ధతిలో బ్యాలెట్ ఎన్నిక ఉంటుందని, సహకార సంఘ కార్యాలయంలోనే నామినేషన్లను స్వీకరిస్తారని తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

రెబ్బెన, జూన్ 19 : రెబ్బెన మండలంలోని పలు గుడుంబా స్థావరాలపై బుధవారం దాడులు నిర్వహించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ దీపక్ తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నర్సింహారెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జ్యోతికిరణ్ ఆదేశాల మేరకు తనిఖీలు చేసి ఖైర్‌గూడ, గోలేటి గ్రామ పరిసరాల్లో స్థావరాలపై దాడులు నిర్వహించి 800 లీటర్ల బెల్లం పానకం పారబోసి, ముగ్గురిపై కేసులు నమోదు చేసి 12 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్ఐలు రమేశ్, సంధ్యారాణి, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రాజేశ్వర్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుళ్లు సురేశ్, కమలాకర్, మమత, రజిత, ధను, నవీన్, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా జాతీయ పఠన దినోత్సవం

రెబ్బెన, జూన్ 19: మండలంలోని పలు పాఠశాలలో బుధవారం జాతీయ పఠన దినోత్సవం నిర్వహించారు. పులికుంట కాలనీ, రేకులగూడ కాలనీలోని పాఠశాలల్లో విద్యార్థులకు పఠనంతో కలిగే ప్రయోజనాలపై వివరిస్తూ అవగాహన కల్పించినట్లు హెచ్ఎంలు శ్రీనివాస్, మహేశ్ తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలను ఆడిస్తూ పాఠశాలకు ఆకర్షితులయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

కన్నెపల్లి, జూన్ 19 : ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కన్నెపల్లి ఎస్ఐ గంగారాం సూచించారు. మండలంలోని టేకులపల్లిలో బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

22న సర్వసభ్య సమావేశం

జైనూర్, జూన్ 19 : జైనూర్ మండల సర్వసభ్య సమావేశం 22న నిర్వహించనున్నట్లు ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22న శనివారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో సమావేశం మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, తమ శాఖల అభివృద్ధి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని సూచించారు.

పొనకల్ సంతకు వేలం

జన్నారం, జూన్ 19 : మండలంలోని పొనకల్ జీపీ పరిధిలో ప్రతి రోజూ నిర్వహించి దిన సంతతో పాటుగా వార సంతకు బుధవారం పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ సింగిడి రమేశ్ సమక్షంలో కార్యదర్శి వేలం పాట న్విహించారు. దిన సంతను పొనకల్‌కు చెందిన బీ రాజన్న రూ.2.61 లక్షలకు, వార సంతను శ్రీరాంనగర్‌కు చెందిన జాజాల శ్రీకాంత్‌రెడ్డి రూ.5.35 లక్షలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ అనిల్, అశోక్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

కోటపల్లి, జూన్ 19 : రైతులు నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలని కోటపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి మహేందర్ సూచించారు. మండలంలోని పారుపల్లిలో రైతులకు విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ గుర్తింపు ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

జైనూర్, జూన్ 19 : కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం జైనూర్‌లో నిర్వహించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క, డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు ముఖ్యఅతిథిగా హాజరై, కేక్ కట్ చేశారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కుడ్మెత విశ్వనాథ్ రావు ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్, జైనూర్ మండల అధ్యక్షుడు షేక్ ముఖిద్, లింగాపూర్ మండల అధ్యక్షుడు లోకేందర్, నాయకులు రషీద్, జమీర్, అమృత్‌రావు, పంద్రం షేకు, ప్రకాశ్, గంగారాం, నాగోరావు, సుదర్శన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్, జూన్ 19 : మంచిర్యాలలోని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నివాసంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తూముల నరేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, నాయకులు చిట్ల సత్యనారాయణ, సిరిపురం రాజేశ్, వసుంధర, హేమలత, తిరుమల, బానేశ్ పాల్గొన్నారు.

మందమర్రి, జూన్ 19 : మందమర్రి పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులతో కలసి మంచిర్యాల జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి కేక్‌కట్ చేసి, విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. అలాగే మార్కెట్‌లోని సంజయ్‌గాంధీ విగ్రహం వద్ద, పాతబస్టాండ్, మార్కెట్, పాలచెట్టు ఏరియాలో కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ నాయకులు కేక్‌లు కట్ చేశారు. నాయకులు గుడ్ల రమేశ్, దేవి భూమయ్య, లక్ష్మణ్, సొతుకు సుదర్శన్, రాచర్ల రవి, రాచర్ల గణేశ్, మెండె భాస్కర్, నోముల ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

మందమర్రి రూరల్, జూన్ 19 : మండలంలోని చిర్రకుంట ప్రభుత్వ పాఠశాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య, కామెర బాలయ్య, దుర్గం సుధాకర్, దుర్గం మోహన్, శ్రీకాంత్, ప్రదీప్, మనోజ్, మధు పాల్గొన్నారు.

కేరళా స్కూల్‌ను సీజ్ చేయాలి

లక్షెట్టిపేట, జూన్ 19 : లక్షెట్టిపేట పట్టణంలోని కేరళ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌ను అధికారులు వెంటనే సీజ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని విశ్రాంతి భవనంలో బుధవారం వారు మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫైర్, ప్లే గ్రౌండ్ లేకుండానే పాఠశాల కొనసాగిస్తున్నారని, అనుమతి లేకుండానే పాఠశాలను పట్టణానికి తరలించడంతో పాటు, 8వ తరగతి అడ్మిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు కేరళ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌పై విచారణ చేపట్టి, యజామాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆ సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, బచ్చలి ప్రవీణ్ కుమార్, చేరాల వంశీ, పూరెళ్లి నితీశ్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో కరపత్రాలు దహనం..

నస్పూర్, జూన్ 19 : జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఓ ప్రైవేటు పాఠశాల కరపత్రాలను ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు దహనం చేశారు. నాయకులు గోపాల్, రాజేశ్, ప్రవీణ్‌కుమార్, సల్మాన్‌పాషా, వంశీ, నితీశ్, అఖిల్, నరేందర్ పాల్గొన్నారు.

మహానుభావుల అడుగుజాడలో నడవాలి

కెరమెరి, జూన్ 19: మహాత్మా జ్యోతిరావుపూలే, అంబేద్కర్, శివాజీ మహారాజ్, కుమ్రం భీం వంటి మహానుభావుల అడుగుజాడలో నడవాలని భారత రాజ్యాంగ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు గేడం హిరిషన్ అన్నారు. గత నెల 20న జిల్లా కేంద్రంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి బుధవారం ఝరి గ్రామంలో సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదే శ్యాంరావ్, శ్రీరాం, భీంరావ్, రామ తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

లింగాపూర్, జూన్ 19 : ఉపాధి హామీలో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని డీఆర్డీవో సురేందర్ సిబ్బందికి సూచించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నాలుగవ విడుత ప్రజా వేదిక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. చిన్న చిన్న తప్పులు మినహా ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. పనుల్లో నాణ్యత పాటించాలని, కూలీలకు పని కల్పించి సకాలంలో డబ్బులు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఎంసీహెచ్‌లో మెరుగైన సేవలు'

మంచిర్యాల అర్బన్, జూన్ 19 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, శిశువులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ హరీశ్ చంద్రా రెడ్డి అన్నారు. దవాఖాన సమావేశ గదిలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంసీహెచ్‌లో తరచు జరుగుతున్న పలు సంఘటనల వల్ల అక్కడి వైద్యులు, సిబ్బంది విధులకు ఆటంకం కల్గుతున్నదన్నారు. ఇటీవల ఓ పేషెంట్ లోర్లీప్స్ వీక్నెస్ వ్యాధి ముదిరిన ఐదు రోజులకు ఎంసీహెచ్‌కు వచ్చినట్లు తెలిపారు. ఆ కేసును రెఫరల్ కోసం వారి బంధువుల సంతకాలు తీసుకొని పంపించామన్నారు. మరిసటి రోజు తీవ్రత ఎక్కువై, వారి మరింత పెరగడంతో 50 మంది ఎంసీహెచ్‌కు వచ్చి గొడవకు దిగారని పేర్కొన్నారు. అలాగే ఆదివారం ఓ బాలింతకు వచ్చిన సమస్యకు, ఎంసీహెచ్‌లో జరిగిన ప్రసవానికి, సెక్షన్‌కు ఏ సంబంధమూ లేదని తెలిపారు. ఈ విషయంలో పేషెంట్‌కు నరం కట్ అయ్యిందని కుటుంబ సభ్యులు గొడవకు దిగారని, వైద్యులను దుర్భాషలాడారన్నారు. ఇలా మూకుమ్మడిగా ఆసుపత్రిపై దాడికి రావడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఎదురైన సమస్యపై స్థానిక పోలీస్‌స్టేషన్లో గానీ, సంబంధిత వైద్యాధికారులకు గానీ ఫిర్యాదు చేయాలని, దాడులకు దిగడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో దవాఖాన ఆర్ఎంవో భీష్మ, జనరల్ దవాఖాన ఆర్ఎంవో శ్రీమన్నారాయణ, గైనకాలజిస్టులు నాగ సింధూజ, అలివేణి, కీర్తిశ్రీ, ప్రశాంతి, ప్రసన్న, అనస్తేషియ వైద్యుడు గణేశ్ పాల్గొన్నారు.

జాబ్ మేళాకు స్పందన

కాగజ్‌నగర్, జూన్ 19 : కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబ్‌మేళాకు స్పందన లభించింది. ఐసీఐసీఐ, ఎస్ బ్యాంకుల్లో ఉద్యోగాల భర్తీకి మేళా నిర్వహించారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి రవి కృష్ణ మాట్లాడుతూ.. యువత జాబ్ మేళకు హాజరై, ప్రైవేటు రంగాల్లోని ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. జాబ్‌మేళాకు 170 మంది హాజరవగా, మొదటి దశలో 35 మంది ఎంపికైనట్లు తెలిపారు. వీరికి రెండో దశ ఆన్‌లైన్ ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ప్రతినిధి సాయి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారం

కెరమెరి, జూన్ 19: సావర్‌ఖేడ ప్రభుత్వ పాఠశాలలోని 5వ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు హైదరాబాద్ ఎస్‌వీఎస్ ఇంటర్ కెమ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ డాక్టర్. టీకే సుధీర్ బుధవారం ప్రతిభా పురస్కారం అందించారు. సాయినీతి(ప్రథమ)కి రూ.5 వేలు, భీరాం(ద్వితీయ)కు రూ.3వేలు, రఘువీర్(తృతీయ)కు రూ.2వేల నగదుతో పాటు ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, మండల నోడల్ అధికారి ఆడే ప్రకాశ్, సినిగేయ రచయిత అక్కల చంద్రమౌళి, హెచ్‌ఎం కడేర్ల రంగయ్య, గ్రామపటేల్ మందాడే మొండి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం

నస్పూర్, జూన్ 19 : మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్‌ను బుధవారం కలెక్టరేట్ చాంబర్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాలతో సన్మానించారు. 14న జరిగిన రక్తదాతల దినోత్సవం సందర్భంగా మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటి గవర్నర్ అవార్డు పొందడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, సభ్యులు మధుసూదన్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కలెక్టర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుమిత్, ప్రధాన కార్యదర్శి గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యక్షుడిగా సోమశేఖర్

రెబ్బెన, జూన్ 19: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం నంబాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెన్న సోమశేఖర్‌ను తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య తెలిపారు. హైదరాబాద్‌లోని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర భవన్‌లో బుధవారం నియామక పత్రం అందించినట్లు తెలిపారు.

దేవాజీకి ఆర్థిక సాయం

కాగజ్‌నగర్, జూన్ 19 : బెజ్జూర్ మండలం కుకుడా గ్రామానికి చెందిన దుర్గం దేవాజీకి సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బుధవారం రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. 'నమస్తే తెలంగాణ' బెజ్జూర్ మండల రిపోర్టర్‌గా విధులు నిర్వర్తిస్తునన దుర్గం దేవాజీ.. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రైవేటు దవాఖానలో చికిత్స పొంది, ఇటీవల ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోనేప్ప.. ఆయన ఇంటికి వెళ్లి, పరామర్శించారు. ఏదైన సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కోనప్ప వెంట కో–ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, ఎంపీటీసీ లంగారి శ్రీనివాస్, సహకార సంఘం మాజీ చైర్మన్ డోకే వెంకన్న, మాజీ వైస్ చైర్మన్ దందేరా ఇస్తారి, మాజీ సర్పంచ్ రవి, కాంగ్రెస్ నాయకులు సిడాం సకారాం, జావిద్, రాజరాం, పురుషోత్తం, అమీరొద్దీన్, రహేమత్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రైతుల ఆర్థికాభివృద్ధికే క్రేడా

కోటపల్లి, జూన్ 19 : ఎస్సీ రైతుల ఆర్థికాభివృద్ధే కేంద్రియ మెట్ట పరిశోధనా సంస్థ (క్రేడా) ధ్యేయమని క్రీడా ప్రిన్సిపల్ సైటిస్ట్ నర్సింహులు అన్నారు. కేంద్రియ మెట్ట పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని మల్లంపేట గ్రామంలోని సుమారు 50 మంది ఎస్సీ రైతులకు ఉచితంగా కంది విత్తనాలను ఎంపీపీ మంత్రి సురేఖతో కలసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వైష్ణవి, మాజీ సర్పంచ్ అక్కల మధూకర్, రైతులు పాల్గొన్నారు.

ముగ్గురికి జైలు..

మందమర్రి, జూన్ 19 : మహిళను బెదిరించి, కొట్టిన కేసులో పులిమడుగు గ్రామానికి చెందిన భూక్యా భీమా, భూక్యా బాబురావ్, భూక్యా ప్రవీణ్‌కు నెల రోజుల జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ బుధవారం మంచిర్యాల ప్రధాన న్యాయమూర్తి సీహెచ్ సంతోష్ తీర్పునిచ్చినట్లు రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 2021 జనవరిలో భూక్యా లక్ష్మిని ఈ ముగ్గురు బెదిరించడంతో పాటు, కొట్టారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదైంది. పీపీ షహీన్ సుల్తానా సాక్షులను ప్రవేశ పెట్టగా, నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్ష విధించినటుల ఎస్ఐ తెలిపారు.

దరఖాస్తుల స్వీకరణ

నస్పూర్,జూన్ 19 : టీజీపీఎస్సీ గ్రూప్–2 ఉద్యోగార్థుల నుంచి ఉచిత గ్రాండ్ టెస్ట్ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన అభివృద్ధి శాఖ అధికారి వినోద్‌కుమార్, బీసీ స్టడీ సర్కిల్ సంచాలకుడు ప్రవీణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4 గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు జూలై 5వ దీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 08732–221280 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

విజయోత్సవ రాలీ

జన్నారం, జూన్ 19 : ఆదిలాబాద్ ఎంపీగా నగేశ్ గెలుపుపై మండల కేంద్రంలో బుధవారం ఎంపీ, జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి రగునాథరావు, రాథోడ్ రమేశ్‌తో కలసి మండలాధ్యక్షుడు మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ తీశారు. ముందుగా తెలంగాణ తల్లి, జయశంకర్ విగ్రహాలకు పూలమా లు వేశారు. కొతం శంకరయ్య, గోలి చెందు, వీరాచారి, సత్యం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
I,MAHOMOOD (Old Name) S/o .SHAIK MOHAMMAD RASUL R/o.H.No.10-95/6,Main Road, Indervelly,Dist. Adilabad.is here by declare that, Hence forth be known as "SHAIK MAHMOOD" as per my all related Identification Proofs Hence Declared.

CHANGE OF NAME
I,MOHAMMED NAJUMUDDIN (Old Name) S/o .NAYEEMUDDIN ,R/o. H.No .4-4-549,Bhuktapur,Adilabad .is here by declare that, Hence forth be known as "MOHAMMED NAJMUDDIN"(New Name) as per all related Documents ,Holding PASS PORT No. A 2620205. Dt: 15-01-1997 Valid Up To 14-01-2007, Issued At Hyderabad, Hence Declared.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677